నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 17 అక్టోబర్ 2024 | పేజీలు 8

# వర్షపు నీటి పారుదలకు ప్రత్యేక చర్యలు

## పునరావాస బాధితులకు మెరుగైన సదుపాయాలు : కమిషనర్ సూర్య తేజ



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాల్లోకి చేరకుండా అవసరమైన అన్ని చర్యలను నిర్విఘ్నంగా చేపడుతున్నామని, అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులతో కలిసి జరుగుతున్న సహాయక చర్యలను కమిషనర్

-మిగతా 2లో

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనంతసాగరం మండల ప్రజలకు, జర్నలిజం వ్యవస్థలో విలువలు పాటిస్తూ...
పాఠకుల మన్నలు పొందుతున్న తెలుగు రాష్ట్రాల అభిమాన పత్రిక
నేటి దిన పత్రిక సూర్య కు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
డాక్టర్లు, సిబ్బంది పి.హెచ్.సి., అనంతసాగరం
శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, అనంతసాగరం
యు.రామయ్య రాష్ట్ర వర్క్‌చార్జ్డ్ ఉపాధ్యక్షులు
యం.మురళీకృష్ణ A.E.- APSPDCL, అనంతసాగరం
డి.రమేష్ ఇన్‌చార్జ్ - E.O.P.R.D. అనంతసాగరం మండలం.

జోరువానలో గిరిజనుల వద్దకు

# సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



2లో..



స్తంభించిన జనజీవనం

# వర్షంతో అతలాకుతలం

## ఎడతెరిపిలేని వర్షంతో వ్యాపారులు విలవిల

నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. గత గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో నెల్లూరు జిల్లా అతలాకుతలమైంది. ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవని పూర్తిగా స్తంభించబోయింది. వ్యాపారులు, రైతులు, సన్న కారు, ప్రజలు వ్యాపారం లేక విలవి లాడుతున్నారు. భారీ వర్షాలు కారణంగా నెల్లూరు నగరంలో జలమయ్యాయి. దీనికితోడు రోడ్లు అతలాకుతలం కావడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందుకు గురయ్యారు. ఇదిలా ఉంటే కుండపోతు వర్షం కురవడంతో తీవ్రనష్టం వాటిల్లింది. చిన్నచిన్న వాగులు వంకలు కూడా వర్షపు నీటితో నిండిపోవడంతో నీళ్లన్ని రోడ్లమీదకు వచ్చి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురియ్యారు. వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజల జనజీవనానికి అంతరాయం కలుగుతోంది. గత 24 గంటల్లో జిల్లాల్లో సగటున 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది.



ప్రధానంగా కావలి జలదంకి బోగోలు, అల్లూరు కొడవలూరు, విడవలూరు నెల్లూరు మండలాల్లో అధిక వర్షం కురుస్తోంది. మరో 48గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ముందు జాగ్రత్తగా ఎన్‌డిఆర్ఎఫ్ దళాలను కూడా సిద్ధంగా ఉంచామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు కావలి, ఆత్మకూరు, నెల్లూరులో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని విద్యాసంస్థలకు ఈరోజు సెలవు ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండండి

## ▶▶ మత్స్యకారులకు సూచించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యటించి మత్స్యకారులతో మాట్లాడారు. సముద్రంలో ఎవరూ వేటకు వెళ్ళద్దని మరో 48 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని స్థానికులను హెచ్చరించారు. జిల్లాలో ఇప్పుడు వరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అధిక వర్షపాతం జలదంకి, కావలి, నెల్లూరు టౌన్‌లో నమోదయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను తరలించామని అన్నారు. పెన్నానది పరివాహక ప్రాంతాల్లో కట్టలు బలహీనంగా ఉన్నచోట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో పోలీస్ అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఎప్పుడు కప్పుడు పరిస్థితిని పరిశీలిస్తున్నామని, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మైపాడు సముద్రతీరంలో మత్స్యకారులు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు విన్నవించు కున్నారు. అందులో ముఖ్యంగా తమిళనాడు రాష్ట్రం నుండి పెద్ద బొట్లతో ఆంధ్రప్రదేశ్ సరిహద్దును దాటి వేట కొనసాగిస్తున్నారని, వద్దు అని చెప్పడానికి వెళ్ళిన మత్స్యకారులపై దాడి చేస్తున్నారని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయమై పైఅధికారులకు తెలియజేస్తామని అలాగే కోస్ట్ గార్డులను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. సుమారు కోటి 20 లక్షల విలువచేసే 50 బొట్లు త్వరలో సాంక్షన్ అవుతాయని వాటికి సబ్సిడీ 36 లక్షలు వస్తుందని 12 లక్షలు డౌన్ పేమెంట్‌తో లోన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, ఈ సౌకర్యాన్ని అందరు వినియోగించుకోవాలని మత్స్యకారులను కోరారు. సోమశిల ఇన్ ఫ్లో రానున్న 48గంటల్లో సుమారు లక్ష క్యూసెక్కులకు చేరవచ్చు అని అలాగే అవుట్ ఫ్లో కూడా పెంచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పెన్నానది పరివాహక ప్రాంతాలలో ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని కోరారు. 18, 19, 20వ తేదీల్లో అవుట్ ఫ్లో పెరిగే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం 25వేల క్యూసెక్కుల వాటర్ మాత్రమే వస్తుందని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు వద్ద అధికారులతో ప్రత్యేకంగా

-మిగతా 2లో

# మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుకు ప్రసంసలు

- కలెక్టర్ ఆదేశాలతో అప్రమత్తంగా కార్పొరేషన్ అధికారులు
- వర్షప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం సేవలు
- ఎక్కడా వర్షపు నీరు ఆగకుండా ముందస్తు చర్యలు
- అండర్‌బ్రిడ్జిల వద్ద నిరంతరం మోటార్లతో నీరు తోడివేత
- అన్ని కాలువల్లో పూడికతీత పనులు
- జేసీబీలతో కాలువల్లో అడ్డంకుల తొలగింపు
- కంట్రోల్ రూం ఫిర్యాదులకు సత్వర పరిష్కారం
- యుద్ధప్రాతిపదికన పనిచేసిన మున్సిపల్ కార్మికులు




నెల్లూరు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ నగరంలో జనజీవనానికి ఎక్కడా ఎలాంటి అంతరాయం కలగకుండా మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంకు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు.

-మిగతా 2లో

# జోరువానలో గిరిజనుల వద్దకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కసుమూరు కొండ కింద కాలనీలో గిరిజనుల దుస్థితి చూసి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చలించిపోయారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూర్బన్ పనులు తప్ప గత ఐదేళ్లలో కాలనీలో జరిగిన పనులు శూన్యమని తెలియజేశారు. ఉరుస్తున్న ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్న గిరిజనులు తాత్కాలికంగా ప్రతి ఇంటికి కప్పేందుకు టార్పాలిన్ పట్టలు తెప్పించడంతో పాటు గిరిజనులకు దుప్పట్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గిరిజనులందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఏ ప్రాంతానికి వెళ్లినా గిరిజనులు దీనావస్థలో ఉండటం బాధాకరమని, త్వరలోనే ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబోతున్నామని, గిరిజనుల సమస్యలను తెలుసుకుని ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు, రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రతి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం అందేలా చూస్తామన్నారు. ప్రతి విషయంలోనూ మొదటి ప్రాధాన్యత గిరిజనులకే ఇవ్వబోతున్నామని, సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న గిరిజనుల్లో మార్పు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, గిరిజనుల జీవితాల్లో మార్పు కోసం పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులతో పాటు స్నేహితుల సహకారం కూడా తీసుకుంటామన్నారు. మనతోటి బిడ్డలైన గిరిజనుల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, కుంకాల దశరథనాగేంద్ర ప్రసాద్, లగుంసాని వెంకయ్య నాయుడు, ప్రభాకర్ నాయుడు, వీరేపల్లి బాబురావు, షేక్ అన్వర్ బాషా, షరీప్, బొర్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం, దుప్పట్లు పంపిణీ

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వర్షాలు కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండలంలోని చౌక చర్ల గ్రామంలో ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న వారికి నివసిస్తున్న బైండింగ్ హెూమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం బియ్యం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు రెవరెండ్ నిర్మల్ కుమార్ టైటస్ మాట్లాడుతూ వరదల కారణంగా చౌక చర్ల గ్రామంలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నామన్నారు వారికి అవసరమైనటువంటి బియ్యాన్ని దుప్పట్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిళ్ళ ఈసిఐ చర్చి పాస్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుకు ప్రసంసలు






*(మొదటి పేజీ తరువాయి)*

జిల్లా కలెక్టరు ఆనంద్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ తమ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. నగరంలో వాహన చోదకులకు ఇబ్బంది కలగకుండా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆత్మకూరు బస్టాండ్, రామలింగా పురం, విజయమహల్ గేటు, మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జిల వద్ద మోటార్లు, మిషన్స్ ద్వారా ఎప్పటికప్పుడు వర్షపు నీటిని, అడ్డంకులను తొలగిస్తున్నారు. దీంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణిస్తున్నారు. గతంలో వర్షాకాలంలో ఈ బ్రిడ్జిల వద్ద నీళ్లు నిలబడి ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు ఇబ్బందులుపడేవారు. ఇప్పుడు అటువంటి ఇబ్బందికర పరిస్థితి లేకుండా చర్యలు చేపట్టారు. రోడ్లపై వున్న చెత్తను మున్సిపల్ ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు తరలిస్తూ దుర్గంధం లేకుండా పరిసరాలు పరిశుభ్రం ఉంచుతున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ 314 మన్సూర్ నగర్, శివాజీ నగర్ సచివాలయం పరిధిలోని తాత్కాలిక ఆక్రమణలను నగరపాలక సంస్థ అధికారులు తొలగించారు. 46వ డివిజన్ ట్రంకు రోడ్డు మెయిన్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి బ్లాక్‌ను తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చేశారు. ఫత్తేఖాన్ పేట మేజర్ డ్రెయిన్ నందు ఉన్న వ్యర్థాలను తొలగించారు. 51వ డివిజన్ నందు చెట్ల కొమ్మలను ముందు జాగ్రత్తగా నగర పాలక సంస్థ సిబ్బంది తొలగించారు. నగరంలోని పొగతోట ప్రాంతంలో కాలువలపై ఉన్న సిమెంట్ పలకలను జెసిబి బ్రేకర్ల ద్వారా తొలగించి కాలువలలో ఉన్న పూడికను తొలగించారు. ఎంజీబీ మాల్ ముందు ర్యాంప్‌లను జేసీబీ సహాయంతో పగలకొట్టడం వలన చుట్టు పక్కల వున్న చిన్న కాలువల్లో పూడిక తీయడానికి, వర్షపు నీరు కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా చర్యలు చేపట్టారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 53 వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ, వెంకటేశ్వరపురం వద్ద వర్షపు నీటిని మోటార్లు సహాయంతో తొలగిస్తున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ వద్ద పైపులలో మట్టి పేరుకొనిపోయి వర్షపునీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడడంతో ఇంజనీరింగ్ అధికారులు వెంటనే మిషన్ పవర్ సహాయంతో పైపుల్లో వున్న మట్టిని వెంటనే తొలగించి వర్షపు నీరు సాఫీగా పారునట్లు చేశారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఆత్మకూరు బస్టాండ్, రామాలింగాపురం, మాగుంట లేఅవుట్, విజయమహల్ గేట్ వద్ద వాహన చోదకులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వర్షపు నీటిని ఎప్పటికప్పుడు మోటార్ల సహాయముతో తొలగిస్తునారు. భారీ వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కార్మికులు నిరంతరాయంగా అందిస్తున్న సేవల పట్ల నగర ప్రజలు భేష్ అంటూ అభినందిస్తున్నారు.

### కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా సత్వర స్పందన

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా 24 గంటలూ హెల్ప్ లైన్ అందుబాటులో ఉంచారు. ఈ కంట్రోల్ రూంకు వస్తున్న ఫిర్యాదులపై వెంటనే సంబంధిత ప్రాంతపు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది అంతా అత్యవసర సేవలను అందించేందుకు సన్నద్ధంగా ఉన్నారు. నగరపరిధిలో అన్ని ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుంది.

## వర్షపు నీటి పారుదలకు ప్రత్యేక చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జెసిబి వాహనాల సహాయంతో నగర వ్యాప్తంగా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు చేపట్టిన పూడికతీత పనులను కొనసాగిస్తూనే ఉన్నామని, నగరవ్యాప్తంగా ఉన్న పెద్ద హెూర్డింగులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల ఆధ్వర్యంలో గుర్తించి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న వాటిని తొలగించామని, ఏ ప్రాంతంలో కూడా హెూర్డింగుల వలన ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రకటిం చారు. నగర పాలక సంస్థ సూచించిన నిబంధనలను ఉల్లంఘించి మురుగునీటి కాలువలపై నిర్మించిన ర్యాంపులు, మెట్లు, ఇతర నిర్మాణాలను తొలగించామని కమిషనర్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా నగర వ్యాప్తంగా విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను గుర్తించి, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు వారిని తరలిస్తున్నామని, బాధిత ప్రజలకు కేంద్రాల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ప్రజలకు తాగునీరు, ఆహారం, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించి బాధిత ప్రజలకు అవసరమైన అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నామని కమిషనర్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు వర్షాల నేపథ్యంలో స్థానికంగా ఏమైనా సమస్యలు ఏర్పడితే 0861 2356777, 0861 2316777 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు. ప్రజలంతా వర్షాలకు ఇండ్లలోనే ఉండి రక్షణ పొందాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయట సంచరించాలని కమిషనర్ తెలియజేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్‌కి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీ లించి వెంటనే తగిన సహాయ చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండండి

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులతో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. పెన్నానది పరివాహక ప్రాంతాలలో ప్రజల కదలికలను కట్టడి చేస్తూ ఉన్నామని, అలాగే పెన్నా నది పరివాహక ప్రాంతాలలో పోలీస్ ఫోర్స్‌ను పెంచామన్నారు, ఆత్మకూరులో స్పెషల్ పార్టీ పోలీస్ ఏర్పాటు చేశామన్నారు. పెన్నానది పరివాహక ప్రాంతాలలో పొర్ల కట్ల బలహీనంగా ఉన్న చోట్ల ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. అనంతరం గంగపట్నం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీనివాసపురం కాలనీలో పునరా వాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో కాసేపు వారి బాగోగుల గురించి మాట్లాడారు. అక్కడ స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తుఫాన్, వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు, ఇల్లు కట్టుబడికి సాంక్షన్ వెంటనే చేయించాలని ఎంపీడీవోకి సూచనలు చేశారు. అలాగే ఎటువంటి అర్హతలు తీసుకోకుండా వెంటనే పంచాయతీ పరిధిలో ఉన్న దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి వారికి ఇల్లు సాంక్షన్ చేయించాలని ఎంపీడీవోకి సూచించారు. అక్కడ గిరిజనులతో భోజనం వసతి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లిపాలెం గ్రామస్తులు ఎంతోకాలంగా కూలిపోయిన బ్రిడ్జి నిర్మాణ విషయమై, వారి పడుతున్న ఇబ్బందుల గురించి కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. వీలైనంత త్వరగా మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాట్లు చేయిస్తానని తెలిపారు. అలాగే స్థానిక గిరిజనుల ఆరోగ్య పరిస్థితిపై అక్కడ ఏఎన్ఎంలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నాగ సంతోష్ అనూష, కోవూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, తాహసిల్దార్ టివిఎం కృష్ణ ప్రసాద్, ఇందుకూరుపేట సబ్ ఇన్స్‌ఫెక్టర్ నాగార్జున రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో నాగేంద్ర, స్థానిక నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, కొండూరు వెంకటరమణారెడ్డి, బోద్దుకూరు సుధీర్, మత్స్యకారులు అధికారులు పాల్గొన్నారు.



# నలుగురు మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, ప్రాంతంలో అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రజలకు చేయూతనిస్తున్న నిత్యాన్నదాత, సామాజికసేవాప్రదాత, శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఇటీవల పట్టణంలో మృతిచెందిన నలుగురి కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల ఆర్థికసాయమందించారు. పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు 650మందివరకు ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనం సమకూరుస్తున్న విషయం, మున్సిపాలిటీలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తుండడం, ఒక వవయాత్రావాహనాన్ని, ఐదు శవశీతలపేటికలను సమకూర్చడం, స్తానిక మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరుపాళెం కూడలి వద్ద రోజూ వేలాదిమంది దాహార్తితీర్చేలా తాగునీటి సౌకర్యం కల్పించడం, ప్రతిభా విద్యార్థులను నగదుపారితోషికాలతో ప్రోత్సహించడం తదితర అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఆయన సేవానిరతిని, వితరణనైజాన్ని, దానగుణాన్ని అందరూ వేనోళ్ళ కొనియాడుతున్నారు. కాగా మంగళవారం కంచి పరమేశ్వరరెడ్డి ట్రస్ట్ ప్రతినిధులు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు ఇటీవల మృతిచెందిన కుటుంబాలవారికి 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందించారు. ఇటీవల 1వ వార్డు పరిధిలో మృతిచెందిన కోవి పెద్ద నరసయ్య, ఏసిపోగు దొరసానమ్మ, 12వ వార్డు పరిధిలో మృతిచెందిన శాగలమూరి పెంచలయ్య, 15వ వార్డు పరిధిలో మృతిచెందిన గంధళ్ళ నాగేంద్ర కుటుంబాలను వారు పరామర్శించి 10వేల రూపాయలవంతున అందజేశారు. వారు కంచి పరమేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుపడంతోపాటు ఇబ్బందిగా ఉన్న తమ కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తున్న పరమేశ్వరరెడ్డిని భగవంతుడు సదా కాపాడాలని, ఇంకా అనేక సామాజిక సేవలందించేలా, తమలాంటి కుటుంబాలను ఆదుకునేలా భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

# డివిజన్ పరిధిలో పర్యటించిన ఇరిగేషన్ ఈఈ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, భారీ వర్షాల నేపద్యంలో ఆత్మకూరు డివిజన్‌పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్థానిక ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో ముమ్మరంగా పర్యటిస్తున్నారు. డివిజన్‌లోని నదులు, కాలువలు, చెరువులు, తూములు, వాగులు తదితరాలను ఆయన గత 3రోజులుగా పరిశీలిస్తున్నారు. బుధవారం కూడా ఆయన పలుప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. భారీవర్షాలకు జలవనరుల పరంగా ఏదేని సమస్యలు, ఇబ్బందులు తలెత్తేపరిస్థితి ఉందా అంటూ ఆయన పరిశీలించడంతోపాటు ఆయా ప్రాంతాల రైతులతో చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీవర్షాలకు ఏదేని సమస్యలు తలెత్తితే వెంటనే చర్యలు తీసుకునేలా, అవసరమైన రింగ్‌బండ్‌లు ఏర్పాటుచేసేలా సిద్ధంగా ఉన్నామని, అన్ని ప్రాంతాల్లో రైతులతో కలిసి చెరువులను, తూములను,

**● అధికారులంతా అప్రమత్తం ● సత్వర చర్యలకు సిద్ధం**

కాలువలను, సమీప వాగులను పరిశీలించామన్నారు. తమ ఇంజనీర్లను, సిబ్బందిని అప్రమత్తం చేశామని, నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్, తమ ఎస్‌ఈ తదితరుల ఆదేశాలతో తాము గత 3రోజులుగా అప్రమత్తంగా ఉన్నామని, జోరువర్షం సైతం లెక్కచేయకుండా తమ పరిధిలోని అన్ని మండలాల్లో పర్యటించామని, అన్నింటిని పరిశీలించామని, అవసరమైన చర్యలకు సంసిద్ధంగా ఉన్నామని, అన్నీ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీఈ యాసిన్, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను పునరావాస కేంద్రాలకు తరలించాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సరైన గృహాలు లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారని వారిని వెంటనే పునరావస కేంద్రాలకు తరలించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి కోరారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ జి.జూలియా భాయ్‌కి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన జలదంకిలోని తూర్పు దోరువు దగ్గర, గౌరవరం మేజర్ కాలువ కట్టపై నివాసముంటున్న గిరిజనులు నివసించేందుకు సరైన గృహాలు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. వారు కష్టపడితేనే వారికి జీవన ఉపాధి అని వర్షాలు పడడంతో పనులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో వర్షాలు వచ్చినప్పుడు జలదంకి జడ్పీ హైస్కూల్‌లో వసతులు కల్పించే వారిని గుర్తు చేశారు. వెంటనే



అధికారులు వారిని పునరావస కేంద్రాలకు తరలించి వాళ్లకి మౌలిక వసతులు, ఆహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మేళంగి అంతోని బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు బట్టల నరసింహం, గడ్డం మాల్యాద్రి పాల్గొన్నారు.

## బలిజ ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ప్రతిభ చూపిన బలిజ సామాజికవర్గానికి చెందిన విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికాలు అందజేసేలా నిర్ణయించామని బలిజ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బీఈఏఎస్ఎస్) అధ్యక్షులు పోతరాజు శ్రీనివాసఅనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, గౌరవసలహాదారు, ప్రముఖచెస్ట్‌వ్యాధి నిపుణులు, నెల్లూరులోని రవిచెస్ట్ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ పోకల రవి తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులై టెన్త్, ఇంటర్మీడియట్, ఐఐటి, ఎన్ఐఐటి, ఎంబిబిఎస్ కోర్సుల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతులమీదుగా ఈనగదు పురస్కారాలను అందించనున్నామని వారు పేర్కొన్నారు. పదవ తరగతిలో 550 మార్కులు సాధించిన, ఇంటర్‌లో 950 మార్కులు సాధించిన, ఐఐఐటి, ఎన్ఐఐఐటి, ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, తల్లికానీ, తండ్రికానీ లేని విద్యార్థులకు 10వేల ఆర్థికసాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకొని ప్రతిభ చూపిన విద్యార్థులకు 5వేల రూపాయల వంతున, ప్రవేటు విద్యాసంస్థల్లో చదువుకొని ప్రతిభ చూపిన విద్యార్థులకు 2వేల రూపాయల నగదు పారితోషికం అందజేస్తామన్నారు. ఈ ప్రోత్సాహాలకు అర్హులైన వారు తమ వివరాలతో 9491923117, 9440510891 నెంబర్లకు వాట్సాప్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ పోకల రవి సౌజన్యంతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని పోతరాజు శ్రీనివాసఅనిల్, కమతం సుబ్బారావులు పేర్కొన్నారు.

## సీపీఎం కార్యదర్శిగా సంధాని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి సీపీఎం శాఖ కార్యదర్శిగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సర్వసభ్యుల సమావేశంలో సంధానిని ఎన్నుకున్నారు. ఆయనను పలువురు పార్టీనాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు నాయకులు శివప్రసాద్, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధాని మాట్లాడుతూ వివిద ప్రజాసమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి పోరాటాలు సాగిస్తామని పేర్కొన్నారు.

## మంత్రి 'ఆనం' పర్యటన వివరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిర్వహించిన మంత్రి మండలి సమావేశంలో పాల్గొనగా గురువారం నుండి నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 17వ తేదీన నెల్లూరులోని తమ కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు రూరల్ మండల ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 3గంటలకు ఏఎస్‌పేట మండల ముఖ్య నాయకులతో సమీక్షలో మంత్రి పాల్గొంటారని, 18వ తేదీన ఉదయం గుంటూరులోని టిడిపి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో పాల్గొంటారన్నారు. 19వతేదీ ఉదయం నెల్లూరులోని మంత్రి కార్యాలయంలో అనంతసాగరం మండల ముఖ్యనాయకులతో, అదేరోజు మధ్యాహ్నం 3గంటలకు మర్రిపాడు మండల ముఖ్యనాయకులతో సమీక్షా సమవేశం నిర్వహిస్తారన్నారు. 20వతేదీ ఉదయం మంత్రి కార్యాలయంలో చేజర్ల మండల ముఖ్యనాయకులతో, మాధ్యాహ్నం సంగం మండల ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారని, 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి పాల్గొంటారని, 22వ తేదీ ఉదయం ఆత్మకూరు మున్సిపల్ ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశంలో రామనారాయణరెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

## ప్రారంభమైన కొత్త మద్యం దుకాణం

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురంలో నూతనంగా లాటరీ ద్వారా లైసెన్స్ పొందిన మద్యం దుకాణాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు పిడుగు రమేష్‌లు ప్రారంభించారు. మధ్య యజమాని శేఖర్ మాట్లాడుతూ.. మద్యం ప్రియులకు ప్రభుత్వం సరఫరా చేసే మేలు రకమైన మద్యాన్ని కొనుగోలు చేసి మద్యం ప్రియులకు విక్రయిస్తామని తెలిపారు. మేలు రకమైన అన్ని రకాలైన మద్యం బ్రాండ్లను అందుబాటులో తీసుకొని వస్తామని తెలిపారు.

# వరదలపై అధికారులతో ఎమ్మెల్యే కావ్య సమీక్ష



**కావలి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంవలన గత మూడు రోజుల నుండి కావలిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక చెరువులు, కుంటలు, డ్రైనేజీ, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలు తరలించేందుకు బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎస్.వంశీకృష్ణ, కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహసిల్దార్ పి.శ్రావణ్‌కుమార్, అలాగే ఇరిగేషన్, మిగతా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. తదుపరి పట్టణం లోని వైకుంఠపురం కళ్ళుగోలమ్మ గుడి దగ్గర ఉన్న అన్నపుగుంట పరిసర ప్రాంతాలను పరిశీలించి అక్కడ నీటిని బయటికి పంపించే కార్యక్రమాలను చేపట్టారు. అలాగే బాలకృష్ణరెడ్డి నగర్ లో పర్యటించి వరదల కారణంగా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ప్రజలకు అవసరమైన భోజనం, త్రాగునీరు, పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన కావలిని సంరక్షించేందుకు కొంత సమయం పడుతుందని కావలిలో 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని, చంద్రబాబు నాయుడు పరిపాలనకు వరున దేవుడు కరుణించి ప్రకృతి పులకరించిందని తెలిపారు. అధిక వర్షపాతానికి లోతట్టు ప్రాంతంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అనధికారంగా అక్రమ కట్టడాల వల్లే ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే అధికార యంత్రాంగం మూడు రోజులుగా నిద్రహారాలు మాని సహాయ చర్యలు చేపట్టడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం నియంత్రించగలిగారని తెలిపారు. చెరువులన్నీ కూడా నీటితో నిండి జలకళను సంతరించుకుంటుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు సహాయంతో త్వరలో రైతులకు నారుమళ్ళకు నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలో ఉన్న అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కెఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, శ్రీకాంత్, మరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా నివాసాల మధ్య బ్రాందీ షాపు వద్దు..

- ఆందోళన చేపట్టిన శాంతినగర్ ప్రజలు
- గ్రామస్తుల ఆందోళనతో షాపు మొయించిన పోలీసులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ముంబై జాతీయరహదారికి ఆనుకొని వున్న శాంతినగర్ సమీపంలో బ్రాందీ షాపు వద్దని మహిళలు నిరసన చేపట్టారు. తమ నివాసాల వద్ద బ్రాందీ షాపుతో అనేక సమస్యలు, గొడవలు వస్తున్నాయని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడే చేరుకొని స్థానికులతో, షాపు యజమానులతో మాట్లాడి షాపును మూయించి వేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా తాగుబోతుల ద్వారా నరకాన్ని అనుభవించామని వాపోయారు. తమ ఇళ్ల పక్కనే మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ ఇళ్లలో దొంగతనాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. 5 సంవత్సరాలు ఇక్కడే బ్రాందీ షాపు ఏర్పాటు చేసి తమను మరింత ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తాగుబోతులు అటుగా వెళ్లే మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే స్పందించి అక్కడ షాపు పెట్టవద్దు అని చెప్పినా ఎమ్మెల్యే ఆదేశా లను బేఖాతరు చేస్తూ మద్యం షాప్ ఓపెన్ చేశారని ఇకనైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

# ప్రజలు అప్రమంతంగా ఉండాలి : సీఎండి సంతోష రావు వెల్లడి



**నెల్లూరు / నవాబుపేట, మేజర్‌న్యూస్ :** వాయుగుండం తీరం దాటుతుందన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష్ రావు తెలిపారు. బుధవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా ప్రతిఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి పరిస్థితి ఎదురైనా ముందస్తుగా 120 బ్యాచ్లు, 674 మంది వర్కర్స్‌తో రెడీగా ఉన్నారని తెలిపారు. డిస్కామ్ లోని అన్ని డివిజన్ లల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసేమన్నారు. ఎటువంటి సమస్య వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1912, 1800 42515 5333, వాట్సప్ నెంబర్ 91333 31912, సూళ్లూరుపేట దగ్గర తీరం దాటుతుందన్న హెచ్చరికలతో ఈ రాత్రే అధికారులను, సిబ్బందిని సూళ్లూరుపేటకు వెళ్ళవలసినదిగా ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు, సామగ్రి అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించి విద్యుత్ పనులు చేయాలని తెలిపారు. యాక్సిడెంట్స్ జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కూడ తెలియచేసారు. విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరు నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని, సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ విషయాలలో జాగ్రత్తలు పాటించాలని తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాక వద్దని ఎక్కడైనా పోల్స్ పడినా, విద్యుత్ లైన్స్ తెగిపడినయని మీ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలని కోరారు. రైతులు ఎవరు తడిచేత్తో మోటార్ స్టాటర్ ఆన్ చేయవద్దని తెలిపారు, తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ పరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే కంట్రోల్ రూమ్స్‌కు గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 1912, 18004251553333 లేదా వాట్సప్ నెంబర్ 9133331912 కు తెలియజేయాలని కోరారు. మెటీరియల్ అంత అందుబాటులో ఉందని తెలిపారు. ప్రతి ఉద్యోగి అధికారులు ఫోన్ చేసిన వెంటనే కమ్యూని కేషన్‌లో ఉండాలని అనగా ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్ ఛార్జింగ్ ఫుల్ చేసి ఉంచుకోవాలని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు ప్రతి ఒక్క సబ్ స్టేషన్‌లో ఇద్దరిని మాత్రమే ఉంచి మిగిలిన ఇద్దరిని అత్యవసర సేవలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. రోప్స్, డ్రిల్లింగ్ మిషన్‌లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శేషాద్రి బాలచంద్ర, సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, పరంధామయ్య, సుధాకర్, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, అల్తాఫ్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తొలి షాపు గౌడ కులస్తులదే..




**నెల్లూరు / నవాబుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలోని నార్త్ రాజుపాలెంలో మద్యం షాపును గౌడ్ కులస్తులు ప్రారంభించారు. నేటి నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి రావడంతో మద్యం షాపులు లాటరీలో పొందిన గౌడ కులస్తులు మొట్టమొదట షాపును కోవూరు నియోజకవర్గం పరిధిలోని నార్త్ రాజుపాలెం లో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నేతలు నడవడి ముత్యంగౌడ్, వెంపులూరు భాస్కర్ గౌడ్, మోర్ల శీనయ్య, పంతంగి సుబ్బారావు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల దైవం కౌండిన్య మహర్షిని గుర్తు చేసుకున్నారు. కల్లుగీత కార్మికులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలని ఈ సందర్భంగా పలువురు నేతలు ఆకాంక్షించారు.

## వియాని హెూమ్‌లో ప్రపంచ ఆహార దినోత్సవం



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-3, 4 ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నెల్లూరు పొదలకూరు రోడ్‌లో ఉన్న వియానీ హెూమ్ చారిటబుల్ ట్రస్ట్‌లో ఉన్నటువంటి పిల్లలకు బెడ్ షీట్స్, బియ్యం, గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరై హెూమ్‌లోని పిల్లలతోటి కాసేపు సమయాన్ని గడిపి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఉన్నత విద్యతో సమాజంలో రాణించి మంచి పౌరులుగా తయారవ్వాలని ఎక్కడ కూడా నూన్యత భావనకు గురికాకుండా ఎదగాలని తెలియజేసి విద్యార్థులకు బెడ్ షీట్లు, పోషకాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ శంకర్ అల్లం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బివి సుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ యుగంధర్, లతిష్, వియాని హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల మూడు రోజుల నుంచి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కావలి పట్టణంలోని మద్దూరుపాడు వద్ద గత తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అక్కడ నివాసం ఉంటున్న వారిని పలకరించారు. పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ పరిసర ప్రాంతాలను పరిశీలించి తక్షణమే పారుతున్న వరద నీటిపై చర్యలకు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నిలిచిపోయిన వర్షపు నీటిని మోటరు ద్వారా తొలగించాలని అధికారులను ఆదేశించారు. టిడ్కోలో నివాసం ఉంటున్న ప్రజలకు మంచినీరు, భోజనం వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, సంబంధిత అధికారులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కొనసాగుతున్న వర్షం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు పట్టణంలో, మండలంలో, డివిజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షం బుధవారం కూడా కొనసాగుతోంది. మరో రెండు రోజులు కూడా అతిభారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణకేంద్ర హెచ్చరికలతో జనాలు ఆందోళనకు గురవుతున్నారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం తెల్లవారుఝాము నుండి వర్షాలు కురుస్తున్న విషయం విధితమే. కాగా బుధవారం కూడా ఆకాశం మేఘావృతమై ఏమాత్రం ఎడతెరిపి లేకుండా వర్షం కురవసాగింది. 4రోజులుగా ఆత్మకూరు డివిజన్‌లో వర్షాలు కురుస్తున్నాయి. ఆత్మకూరు, అనంతసాగరం మండలాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన వరిపైరు పంటదశలో ఉన్నందున తీవ్రనష్టం కలుగనుందని రైతులు వాపోతున్నారు. ఈవర్షం రబీసీజన్‌కు మేలుజరుగుతుందని పలువురు భావిస్తున్నారు. మంగళవారం డివిజన్‌లోని ఆత్మకూరు మండలంలో 97.4మీ.మీలు, సంగం మండలంలో 138.2, అనంతసాగరం మండలంలో 123.8, చేజర్ల మండలంలో 114.8, కలువాయి మండలంలో 111.6, ఏఎస్‌పేట మండలంలో 103.0, మర్రిపాడు మండలంలో 91.0, ఉదయగిరి మండలంలో 82.0, సీతారామపురం మండలంలో 51.0మీ.మీల వర్షపాతం నమోదైంది. ఈనెల 13వ తేదీన వర్షాలు ప్రారంభం కాగా ఆరోజు ఆత్మకూరు మండలంలో 2.4, అనంతసాగరం మండలంలో 5.4, మర్రిపాడు మండలంలో 32.6, సీతారామపురం మండలంలో 7.2మి.మీల వర్షం మాత్రమే కురవగా రెండవరోజైన సోమవారం ఆత్మకూరు మండలంలో 16.2, సంగం మండలంలో 12.8, అనంతసాగరం మండలంలో 12.4, చేజర్ల మండలంలో 9.2, కలువాయి మండలంలో 22.4, ఏఎస్‌పేట మండలంలో 28.8, మర్రిపాడు మండలంలో 27.4, ఉదయగిరి మండలంలో 32.4, సీతారామపురం మండలంలో 10.8మిల్లీమీటర్ల వర్షం కురవగా మూడవరోజైన మంగళవారం డివిజన్‌లో 740.4మి.మీల వర్షం కురిసింది. సగటున మంగళవారం 82.3మి.మీల వర్షం కురిసింది. మూడవరోజుకు వర్షం రెట్టింపుకాగా బుధవారం సీతారామపురం మండలంలో 97.2మి.మీలు, ఉదయగిరి మండలంలో 87.8, కలువాయి మండలంలో 76.2, అనంతసాగరం మండలంలో 58.2, సంగం మండలంలో 47.6, ఆత్మకూరు మండలంలో 44.6, చేజర్ల మండలంలో 38.4, ఏఎస్‌పేట మండలంలో 35.4, మర్రిపాడు మండలంలో 35.4మి.మీల వర్షం కురవగా మరో రెండు రోజుల్లో అతిభారీ వర్షాలు కురవనున్నాయన్న హెచ్చరికలనేపధ్యంలో మరెంతగా వర్షపాతం నమోదుకానుందో చూడాల్సి ఉంది. అల్పపీడనం, తుఫాన్, భారీవర్షాల హెచ్చరికలతో స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ముందుగానే స్పందించి అన్నిమండలాల్లో, ఆత్మకూరు పట్టణంలో అధికారులనందరినీ అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. పెన్నాపరీవాహక గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. అధికారులకు అన్నీ ముందస్తు జాగ్రత్తల సూచనలు చేశారు. స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని బుధవారం అనంతసాగరం మండలం పడమటికంభంపాడులో జనాలను తరలించిన పేనరావాసకేంద్రాన్ని పరిశీలించి అధికారులతో చర్చించి అక్కడ ఏర్పాటు చేసిన భోజనాన్ని పరిశీలించారు. అధికారులందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. లోతట్టుప్రాంతాలకు చెందిన 45కుటుంబాలకు చెందిన 150మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీవర్షాల నేపధ్యంలో ఆర్డీవోతోపాటు అన్ని మండలాల తహశిల్దార్లు, స్థానిక డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధరం, అందరు ఎస్‌ఐలు, అందరు తహశిల్దార్లు లోతట్టు, తీరప్రాంత గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అందరూ అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



# కాకుపల్లిలో పల్లె పండగ



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లి గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకుపల్లి గ్రామంలో 10లక్షల రూపాయల నిధులతో డ్రైన్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నాం. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ సభలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్, ఎంపీటీసీ రవీంద్ర రెడ్డి, సర్పంచ్ కోసురు సుభాషిణి, ఉపసర్పంచ్ సాల్మన్, టిడిపి నాయకులు కోసురు కేశవులు, శివకుమార్, మహీంద్రా రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వెంకటరత్నం, మోహన్, కోటేశ్వరరావు, వేణు, శ్రీను, సూర్యం, మనోహర్, రామకృష్ణ, బుజ్జమ్మ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ




వరికుంటపాడు, మేజర్‌న్యూస్ : శనగ విత్తనాల కోసం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రారంభించామని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. బుధవారం విరువురు రైతు సేవ కేంద్రంలో పొలంబడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు శారద ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో రవికుమార్ మాట్లాడుతూ.. మండలంలో సుమారుగా 1200 ఎకరాలు వరకు రబీ శనగ సాగు చేయుటకు సిద్ధంగా ఉన్న రైతులు విత్తనాల కొరకు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ తెలిపారు. జేజీ-11 ఎర్ర శనగలు రకం 20 కేజీల విత్తనం సంచి పూర్తి ధర 1880 రూపాయలు కాగా వాటిని 25 శాతం రాయితీ తో 1410 రూపాయలకు, 20 కేజీల కేఏకే-2 తెల్ల శనగలు సంచి పూర్తి ధర 2420 రూపాయల కాగా 25 శాతం రాయితీ 1815 రూపాయలకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి పట్టాదారు భూమి పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకువెళ్లి బయోమెట్రిక్ ద్వారా విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి



సైదాపురం, మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ముందు చర్యల్లో భాగంగా నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తురిమెర్ల వద్ద పీలేరు, మాలేరు వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడం పరిశీలించిన మండల అధికారులు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మొక్కలను జెసిబి సాయంతో ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్ఐ తొలగించడం జరిగింది. వాగు సమీపంలో ఉన్న ప్రజలు ఎవరు కూడా కాలువల వద్దకు గుంటలు వద్దకు పోవద్దని ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వైద్య శిబిరాలను పరిశీలించిన డాక్టర్ ఖాదర్ వలీ



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : అల్ప పీడనం భారీ వర్షాల కారణంగా ముత్తుకూరు మండలంలోని పరిసర తీరప్రాంతాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఏడీడీఎల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ ముత్తుకూరు మండలంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో పరిసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సిబ్బందిని వైద్య అధికారిని దేవికృపను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి రోగులకు అందించే మందులను పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలను అందించారని వైద్య అధికారి దేవి కృపా తెలిపారు. కృష్ణపట్నం గ్రామంలో తుఫాను షెల్టర్ లో పునరావాసం పొందుతున్న బాధితులను పరామర్శించి తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వైద్య శిబిరాలను కొనసాగించాలని డాక్టర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు దేవీ కృప, రమ్య జ్యోతి, హెచ్ఈఓ శాస్త్రి, సూపర్వైజర్లు కృష్ణంరాజు, ప్రమీల, ఉష, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగి ఉన్న ప్రాంతాలు పరిశీలన



కావలి, మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కావలి ఆముదాలదీన్నే ప్రాంతంలో ఉన్న ఎస్టీ కాలనీ నీట మునిగి ఉన్న ప్రాంతాన్ని కావలి ఎంపీడీవో శ్రీదేవి పర్యవేక్షించి ఇబ్బంది పడుతున్న 30మంది గిరిజనులను పునరావాసం కొరకు మండల పరిషత్ పాఠశాలలకు తరలించి వారికి కావలసిన భోజనం, త్రాగునీరు అవసర మైన వసతులు కల్పించారు. వీటితోపాటు సిబ్బంది కూడా ఉన్నారు.

## ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల వల్ల అనేక రకాలైన ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. రైతులు, గంగ పుత్రులు మరింత జాగ్రత్త వహించాలి. లోతట్టు ప్రాతంలో ఉండేవారు, పెన్నానది అనుకోని ఉండే గ్రామాలు, కాలనీలు అదేవిధంగా నెల్లూరు ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించండి. పెన్నానది సోమశిల బ్యారేజ్ నుండి ఊటుకూరు వరకు ఉన్న పొర్లు గట్ట ఎక్కడెక్కడ బలహీనం గా ఉందో గుర్తించి వెంటనే యుద్ధ ప్రాధిపదకన మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రజలందరిని సరక్షిత ప్రదేశాలకు తరలించి ఆహారం, తాగునీరు అందించాలి. ప్రభుత్వ అధికారులు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్న కృష్ణపట్నం పోర్టు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నైపుణ్యాభివృద్ధికి అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా కృషి చేయడం జరుగుతుందని అదాని స్కిల్ డెవలప్మెంట్ సీఈవో జితిన్ త్రివేది పేర్కొన్నారు. బుధవారం కృష్ణపట్నం పోర్ట్‌లో అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో పోర్ట్ సంబంధిత కోర్సులను ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జతిన్ త్రివేది మాట్లాడుతూ.. ఆదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కృష్ణపట్నంలో పోర్ట్ సంబంధిత కోర్సుల శిక్షణా కార్యక్రమాల ద్వారా యువతకు నైపుణ్య అభివృద్ధిలో ఆదాని స్కిల్ డెవలప్మెంట్ కృషి చేస్తుందని తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోర్ట్, లాజిస్టిక్స్ రంగం ప్రస్తుతం విస్తృతంగా అభివృద్ధి చెందుతూ ఉన్నాయి. ఆ నేపథ్యంలో, యువతకు పోర్ట్ రంగంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, తద్వారా ఉజ్వల భవిష్యత్తును కల్పించుకునేందుకు వీలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టాము. రబ్బర్ టైర్డ్ గ్యాంట్రీ, మెరైన్ ఇంజన్లు, మెకానికల్ సిస్టమ్, లైట్ మోటార్ వెహికల్ ఇంకా హెవీ మోటర్ వెహికల్ తదితర అధునాతన కోర్సులు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సహాయపడను న్నాయి. అదే విధంగా, మా కేంద్రం యువతకు నాణ్యమైన శిక్షణను అందించడానికి కట్టుబడి ఉంది. ఈ క్రమంలో ప్రవేశ పెట్టిన కొత్త కోర్సులు పోర్ట్ కార్యకలాపాలకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించగలవు అని పేర్కొన్నారు. ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్, సిఓఓ రాజన్‌బాబు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం ద్వారా యువత సమగ్ర అభివృద్ధి సాధించాలని, కృష్ణపట్నం ప్రాంత యువతకు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలను అందించాలని వరు ఆశాభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జి.వేణు గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఎడతెరిపి లేని వర్షాలు కారణంగా మండలంలోని పలు గ్రామాలలో తహసిల్దార్ చంద్రశేఖర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాయుగుండం కారణంగా గత మూడు నుంచి కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తాము మండలం రామచంద్రపురం ఎస్టీ కాలనీ, మరి కొన్ని ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ఇంటింటికి వెళ్లి వాళ్లకి ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నామని అన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. అనంతరం బాధ్యత కుటుంబాలకు ఆహారం తాగునీటిని స్థానికుల సహకారంతో అందించమన్నారు.

## స్వామీజీని దేశ బహిష్కరణ చేయాలి



**నెల్లూరు / నవాబుపేట, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్వామీజీపై దేశ బహిష్కరణ చేయాలని సయ్యద్ సమీ హుసేని డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని స్థానిక కోటమిట్ట యూసిఫియా మసీదు నుండి మైనారిటీ నాయకులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లౌకిక దేశం అయినా భారతదేశంలో ఏ మతం వారికి వారి మత విశ్వాసాలను ఆచరించడం సహజమని కానీ యతి నరసింగ ఆనంద సరస్వతి ముస్లిం ప్రవక్త పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల ముస్లిం హిందూ కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్నదని కావున ఇటువంటి వ్యాఖ్యలు చేసిన స్వామీజీని దేశ బహిష్కరణ చేయాలని 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఇటువంటి చర్య సౌభ్రాతత్వం, వివిధ మతాల మధ్య అంతరం సృష్టించడం తగదని కావున వారిపై చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఎందుకంటే అతని ఈ ప్రకటనలు పబ్లిక్ ఆర్డర్‌కు విఘాతం కలిగించడానికి, ఉగ్రవాదం ముసుగులో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రయత్నంగా చూడవచ్చుని అన్నారు. సెప్టెంబర్ 19న జరిగిన ఒక కార్యక్రమంలో ద్వేషపూరిత ప్రసంగం సందర్భంగా స్వామీజీ చేసిన అత్యంత అభ్యంతరకరమైన, ఖండించదగిన ప్రకటనలు చేశారన్నారు. ఈ ప్రసంగంలో ప్రవక్త ముహమ్మద్ పై అవమానకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఇది నాతో సహా మిలియన్ల మంది ముస్లింల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని చెప్పారు. ఆయన వ్యాఖ్యలు ఒక నిర్దిష్ట సమాజంలోని మత విశ్వాసాలను అవమానించడమే కాకుండా ద్వేషాన్ని ప్రచారం చేయడం, మత అసహనాన్ని ప్రేరేపించడం, మతపరమైన ఉద్రిక్తతను సృష్టించడం అన్నారు. స్వామీజీకి ఇలాంటి సంచలన ప్రకటనలు చేసిన చరిత్ర ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జియాఉల్ హక్, సమీర్ ఖాన్, మౌలానా అబ్దుల్ అజీజ్, ఆసిఫ్ పాషా, కాలేషా, జుబేర్, అబూబకర్, మస్తాన్, షకీల్, నెల్లూరు నగరానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారులకు పలు సూచనలు : తహసీల్దార్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాలు నేపథ్యంలో బుధవారం మండల తహసిల్దార్ సురేష్ బాబు మంగమూరు గ్రామంలోని పిల్లి వాగును జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించి అక్కడి మత్స్యకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగు నెల్లూరుకు 400 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైనందున ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని సూచించామన్నారు. సముద్రంలో చేపల వేటలో ఉన్నటువంటి మద్రాసు బోట్లు వచ్చి హార్బర్ లో నిలుపుదల చేశారని వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ వజిత్, గ్రామ రెవెన్యూ అధికారి బాల నరసింహ, మత్స్యకారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అధ్వాన్నంగా అంతర్గత రహదారులు

- వర్షానికి ఏర్పడ్డ మోకాల్లోతు గుంతలు
- ఇబ్బందుల్లో మర్రిపాడు మండల ప్రజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా కురిసిన వర్షానికి మర్రిపాడు మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు అద్వాన్నంగా మారాయి. దీంతో ఆ గ్రామాల్లోని రహదారులు మోకాల్లోతు గుంతలతో దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ఆ మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వర్షపు నీరు పక్కకు పోయేందుకు వీలు లేకుండా పోవడంతో అంతర్గత రహదారుల్లోనే నిల్వ ఉండిపోయింది. దీంతో గ్రామాల్లోని ప్రజలు నడిచేందుకు కూడా వీలు లేకుండా పోతోంది. వర్షాకాలం వస్తుందని తెలిసినప్పటికీ అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొనిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకుండా పోవడంతో వర్షపు నీరు అంతర్గత రహదారుల్లో నిల్వ ఉండి పోతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు జరిగినప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతుందని విమర్శిస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు వేసిన కాంట్రాక్టర్లు డ్రైనేజీ వ్యవస్థ లేక మార్జిన్లలో వేయాల్సి ఉండగా వాటిని వేయకుండానే బిల్లులు చేసుకోవడంతో ఈ పరిస్థితి దాపురి వచ్చిందని మరికొందరు ఆరోపిస్తున్నారు. ఈ వర్షపు నీరు నిలవ ఉండడం కారణంగా అతి కొద్ది రోజుల్లోనే సీజనల్ వ్యాధులు వ్యాపించి పలు రోగాలకు గురవుతామని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా అధికారులు స్పందించి అంతర్గత రహదారులను మరమ్మతులు చేయించడం కానీ, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం కానీ, నిలవ ఉండే నీటిని తొలగించడంతోపాటు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## చెర్లోయడవల్లిలో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్థుత రబీసీజనుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి విత్తనాలు వివరాలను గురించి ఆయన రైతులకు వివరించారు. 25శాతం సబ్సిడితో (జెజి11), శనగ విత్తనాలు ఏపిసీడ్స్‌ద్వారా 70.50రూపాయలకు, (కెఏకె2) విత్తనాలు 90.75రూపాయలకు రైతులకు అందజేస్తున్నామన్నారు. వరి విత్తనాలు రకాలు, వాటి సబ్సిడిపోను మిగతా చెల్లించాల్సిన ధరలు వివరించారు. 487టన్నుల యూరియా, 96టన్నుల డిఏపి, 77టన్నుల సూపర్‌ఫాస్ఫేట్, 79టన్నుల ఎంవోపి, 477టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని కిషోర్‌బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో విఏఏ బి.శ్రీహర్ష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దొంతాలి, అంబాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దంతాలి, అంబాపురం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ.. వరిలో వచ్చే తెగుళ్లను గురించి వాటి నివారణ చర్యలను గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ అందించే పథకాలను గురించి మాట్లాడుతూ.. పిఎం కిసాన్ 18వ విడత నగదు జమ కాని రైతులు ఉన్నట్లయితే స్థానిక రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. రైతులకు వరి సాగులో పలు సలహాలు సూచనలు అందించడం జరిగింది. రాబోయే రబీ సీజనుకు సంబందించి వరిలో మేలైన, అధిక దిగుబడి రకాలను గురించి రైతులకు వివరించారు. బీపీటీ 5204 వరి రకం సాగు చేయదలచిన రైతులు అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 మధ్య నార్లు పోసుకోవాలని, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638 రకాలు సాగుచేయదలచిన రైతులు నవంబర్ 15వ తేదీ తర్వాత నార్లు పోసుకోవడం వలన అధిక దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు.



వరిలో సూక్ష్మ పోషకాల ఆవశ్యకతను, సూక్ష్మ పోషక లోపాల నివారణ చర్యలను వివరించారు. భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దొంతాలి గ్రామపంచాయతీ కార్యదర్శి విజయకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయసారధి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేలటూరులో పునరావాసం కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం నేలటూరు పాలెం భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటిమయం అయి ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తుఫాను నేపథ్యంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఆర్డీవో నాగ సంతోష అనూష పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. బుధవారం పునరావాస కేంద్రాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాల విషయమై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించారు. మండల తాసిల్దారు బాలకృష్ణారెడ్డి తో పున రా వాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయమని చర్చించారు. నేలటూరు పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వావిళ్ళ జనార్ధన్ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 52 కుటుంబాలకు వసతి కల్పించినట్లు తాసిల్దారు ఆర్డిఓకు తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి ఎటువంటి ఇబ్బందులు చూడాలని ఆర్డిఓ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, మండల ప్రజా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల ఏర్పాటును అడ్డుకున్న స్థానికులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటును స్థానికులు బధవారం అడ్డుకున్నారు. లాటరీలో మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తులు ఆనకట్ట సమీపంలోని దుకాణం ఏర్పాటు చేసేందుకు ఆద్దెకు ఓ గదిని తీసుకొన్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు దుకాణం ఏర్పాటును అడ్డుకున్నారు. దీంతో గదిని అద్దెకు ఇచ్చిన యజమానురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దుకాణం ఏర్పాటుపై ఎక్సైజ్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు.

**యూనియన్ రోడ్డులో ఆందోళన :** తమ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని బుధవారం యూనియన్ రోడ్డు ప్రాంత వాసులు ఆందోళన చేపట్టారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో సమాచారం తెలుసుకున్న స్థానికులు అక్కడ చేరుకొని నినాదాలతో కూడిన ఆందోళన చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని



వినతిపత్రం అందజేశారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసే సమీపంలో మసీదు. మదరసాలు ఉన్నాయన్నారు. నివాసాలకు మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే పలు ఇబ్బందులు తలెత్తుతాయని, అధికారులు స్పందించి పట్టణ శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## గుడిపాడు వాగును పరిశీలించిన తహసిల్దార్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుడిపాడు వద్ద వాగును బుధవారం తహసిల్దార్ రామకృష్ణ, ఎస్ఐ ఏ సైదులు పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో ఈ వాగును పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప ఎవరు బయటికి రావద్దని విద్యుత్ స్తంభాల వద్ద ఉండరాదని పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి మన సూచనలు అందజేశారు. అలాగే మండలంలోని సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని పేర్కొన్నారు.

## ఆల్తుర్తి తిప్పవాగును పరిశీలించిన అధికారులు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆల్తుర్తి గ్రామ సమీపంలోనున్న తిప్పవాగును అధికారులు పరిశీలించారు. గత 2రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలకు తిప్పవాగు ఉధృ తంగా ప్రవహిస్తుంది. ఈ నేప



థ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పొదలకూరు సిఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్ స్థానిక అధికారులు, నాయకులతో కలిసి వాగును పరిశీలించారు. వాగుకు రెండు వైపుల రాకపోకలు కొనసాగకుండా జెసిబితో గాడి తవ్వించి, ముళ్లకంచె వేయించారు. గ్రామస్థులకు, పశువులు మేపుకునే వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి వర్క్ఇన్‌స్పెక్టర్ రియాజ్, పంచాయతీ సెక్రటరీ సురేష్, టిడిపి నాయకులు ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఖాదర్ బాషా, అట్లా శివ నారాయణ, శ్రీనయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులు ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మద్యం పాలసీని మారుస్తూ జీవోలో జారీ చేశారు. ఈ మాసం మొదటి వారంలో పూర్తయిన సందర్భంగా నూతన మద్యం పాలసీలో ప్రభుత్వం లాటరీ పద్ధతిని ప్రవేశపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన మద్యం షాపులు బుధవారం తెరుచుకున్నాయి. గత కొద్దిరోజుల వరకు పాత మద్యం రేట్లుతోనే వ్యాపారాలు లావాదేవులు జరుగుతాయని, నూతన మద్యం దుకాణాల్లోకి రాగానే ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం అమ్ముతారని నిర్వాహకులు తెలిపారు. పాత స్టాకు ఉన్నందున అదే మద్యం రేట్లకు అమ్ముతున్నట్లు తెలిపారు.

## ఆలయ ధ్వంశాన్ని ఖండించిన మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆంజనేయ స్వామి ఆలయాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి నమామీ గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఖండించారు. గతంలో హిందూ దేవుళ్ళ విగ్రహాలను మాత్రమే దుండగులు ధ్వంసం చేసేవారు. నిన్నటి రోజున అన్నమయ్య జిల్లాలో అటవీ ప్రాంతంలో ఉన్న ఆంజనేయ స్వామి



దేవాలయాన్ని పేల్చివేసేందుకు కుట్ర చేశారు. ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి దోషుల అరెస్టు చేయాలని, హిందూ ఆలయాలకు భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## నూతన మద్యం షాపులు ప్రారంభం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకిలో బుధవారం నూతన ప్రారంభమైంది.షాపు యజమాని పచ్చ మనీషా చౌదరి, పెంచల నాయుడులు అభిమానులు పలు పార్టీల నాయకుల ఆశీస్సులతో షాపు ప్రారంభం అయింది.వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చ పెంచల నాయుడు, పచ్చ మనీషా చౌదరి, నక్కా మాధవరావ్, గంటా అశోక్ చిత్తా బత్తిన మస్తాన్‌రెడ్డి, మాటేపు ఏడుకొండలు, మునగాల తిరుమలరెడ్డి, కూరపాటి మాలకొండ రెడ్డి (చిన్న) మండలంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

- అప్రమత్తమైన పోలీస్, రెవెన్యూ అధికారులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో జలదంకి మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జలదంకి నుంచి కలిగిరి మండలం చిన్న అన్నలూరు వెళ్లే మార్గంలో ఉన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గోపన్నపాలెం సమీపంలో ట్రాక్టర్ల సహాయంతో ప్రజలు వాగులు దాటుతున్నారు. చామదల సమీపంలోని నేరెళ్ల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. కమ్మపాలెం తదితర గ్రామాలలో జలదంకి తాసిల్దార్ ప్రమీల పర్యటించారు. జలదంకి ఎస్ఐ లతీపున్నిసా జలదంకి మండలంలో పర్యటించి ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకి రావద్దు అంటూ హెచ్చరికలు జారీ చేశారు.

# పునరావాస కేంద్రాల్లో 900 మంది

- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలిస్తున్న అధికారులు
- నిరంతరం పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆనంద్
- పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు
- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా జిల్లా యంత్రాంగం






**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంది. జిల్లాకు భారీ వర్షాలు, తుఫాను ముప్పు ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ, వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ ముందుగానే జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. దసరా సెలవులకు వెళ్లిన అధికారులు తక్షణమే విధులకు హాజరు కావాలని, సెలవులో ఉన్న వారు సెలవులు రద్దు చేసుకుని రావాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో భారీ వర్షాలు నమోదు కావడంతో జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అందరూ హెడ్ క్వార్టర్స్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేసి దిశా నిర్దేశం చేసారు. అధికారులు గ్రామ స్థాయిలో ఉండటం వల్ల ఇళ్లలోకి నీరు చేరగానే సత్వరమే స్పందించి పునరావాస కేంద్రాలకు చేర్చారు. పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు, ఉదయం అల్పాహారం, రెండు పూటలా భోజనం తదితర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో ఇప్పటి వరకు 14 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 312 కుటుంబాల్లోని 870మందిని తరలించారు. నెల్లూరు నగరంలో నక్కల సెంటర్‌కు చెందిన 80మందిని పీఎంఆర్ స్కూల్‌కు తరలించారు.నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ బుధవారం వారికి స్వయంగా ఆహారం వడ్డించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ ఇందుకూరుపేట మండలం గంగ పట్నం పంచాయితీ శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. భోజనం సక్రమంగా అందుతుందో లేదో ఆరా తీశారు.ఇల్లు లేని వారికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని ఆయా డివిజన్లలో ఆర్డీఓలు, తహసీల్దార్లు స్వయంగా పర్య వీక్షిస్తున్నారు. ఆత్మకూరు, కందుకూరు, కావలి డివిజన్ పరిధిలో 312 కుటుంబాల్లోని 870 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆత్మకూరు డివిజన్ ఆత్మకూరు మండలంలో బండారుపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 5కుటుంబాలను, అప్పారావుపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 15 కుటుంబాలను, కరటంపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో 15 కుటుంబాలను, అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామ మండల పరిషత్ స్కూల్‌లో 17 కుటుంబాలను, ఇనగలూరు పంచాయతీ కార్యాలయంలో ఐదు కుటుంబాలు, చేజర్ల మండలం పెళ్లూరు గ్రామంలో 11 కుటుంబాలను తరలించారు. నెల్లూరు డివిజన్‌లోని బుచ్చిరెడ్డిపాలెం మండలం ఇసుక పాలెం గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో 38కుటుంబాలను, ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో 5 కుటుంబాలకు పునరా వాసం ఏర్పాటు చేశారు. కందుకూరు డివిజన్‌లో ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో సైక్లోన్ సెంటర్‌లో 35 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. అల్లూరు మండలం సింగపేట గ్రామంలో 10 కుటుంబాలు, కావలి డివిజన్ పరిధిలో ముసునూరు కావలి పట్టణంలో మండల పరిషత్ స్కూల్ రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి 141 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 14 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. బుధవారం వరకు జిల్లాలో మొత్తం సుమారు 900 మంది ప్రజలను పునరాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు భోజన సౌకర్యాలు త్రాగునీరు, పాలు, బెడ్‌షీట్లు తదితర సౌకర్యాలు జిల్లా యంత్రాంగం కల్పించింది. ఇళ్లలో నీరు తగ్గే వరకు పునరావాస కేంద్రాలలోనే ఉంచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

# పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

## మండలంలో 2.86 లక్షలతో సీసీ రోడ్లుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు మహర్దశ పడుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు మండలం లోని కాటేపల్లి రావిపాడు బీసీ కాలనీ ఎస్టీ కాలనీ నందిగుంట గ్రామాలలో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. పురోహితుల మంత్రోచ్ఛరణ నడుమ శిలాఫలకాలను ఆవిష్కరించారు. జోరు వానను సైతం లెక్కచేయక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటిస్తూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలోని పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్ర మాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా వచ్చిన పనులను గుర్తించి వాటి అభివృద్ధి కోసం శంకుస్థాపనలు గావిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంజీవిని లాంటి సోమశిల జలాలను నియోజకవర్గానికి తీసుకువచ్చి ఇంటింటి కొళాయి ద్వారా మంచినీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులను పర్యవేక్షించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకుల సారథ్యంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, కంభం అనసూయమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, యన్నం



రామచంద్రారెడ్డి, ఓంకారం వేణుగోపాలు, పెద్ద రాఘవరెడ్డి, చిన్న రాఘవరెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, చల్ల శ్రీనివాసులు యాదవ్, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, గాలి రామ్మోహన్ నాయుడు, రావిపాడు సర్పంచ్ మాలక్ష్మమ్మ, కాటేపల్లి సర్పంచ్ రాములమ్మ, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, పంచాయతీరాజ్ శాఖ మణికుమార్, ఏఈ తిరుమల రావు, ఏపీ డి.గాయత్రీ దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చిన్న మస్తానయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, కోవి రమణారావు, పులివర్తి ప్రసాద్, దంతులూరు ప్రవీణ్, మల్లెం కొండయ్య, దంతులూరి ప్రసాద్, గోగడ శ్రీనివాసులు, సీఐ వెంకటనారాయణ, ఎస్ఐ వీర ప్రతాప్, నీలం పెరుమాళ్ళు, వనిపెంట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు యాకసిరి భవాని, వాణి, చిలకల వెంకట రెడ్డి, గంగపట్ల వెంకయ్య, భోజనపు ఆనంద్, కొప్పూరి వెంకటరత్నం, నందిగుంట సర్పంచ్ చిలకల ఖాజరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆహారం పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామతీర్థం రామ చంద్రపురంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు స్థానిక టీడీపీ నాయ కులు ఆవుల వాసు బుధవారం ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మండలంలోని రామతీర్థం రామచంద్రాపురం లోతట్టు ప్రాంతాలైన ఎస్సీ ఎస్టీ కాలనీలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న తాను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు దాదాపు 250 మందికి ఆహారాన్ని అందచేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా స్థానిక అధికారి యంత్రాంగం కూడా తమకు పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని అవసరమైతే వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు జలదంకి నుంచి కలిగిరి మండలం అన్నలూరుకి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ లో గోపన్నపాలెం గ్రామ సమీపంలో చప్టా వాగు ఉధృతంగా ప్రవహి స్తుంది. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే వారు రాకపోకలు సాగించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. జలదంకి మండలంలో తుఫాన్ ప్రభా వంతో కురుస్తున్న వర్షాలకు జలదంకి నుంచి కలిగిరి మండలం అన్న లూరు వెళ్లే రోడ్డులో గోపన్న పాలెం సమీపంలో చప్ట పై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. జలదంకి మండలంలో దాదాపుగా గోపన్నపాలెం, గట్టుపల్లి, చింతలపాలెం, తిమ్మసముద్రం, కేశవరం, దాసరి అగ్రహారం గ్రామాలు ఈ రోడ్డుపైన రాకపోకలు సాగించాలి. దీనితో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నాయి. ట్రాక్టర్ సహాయంతో అటుగా వెళ్లే వారికి సహాయం చేస్తున్నారు.





## జోష్ అందుకున్న మద్యం దుకాణాలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో గత వైయస్సార్ ప్రభుత్వంలో మద్యం షాపులు ప్రభుత్వ మద్యం షాపులుగా నడపబడ్డాయి. గత వారం రోజులుగా మద్యం షాపులో మద్యం ఖాళీ అవడంతో లిక్కర్ ప్రియులు లిక్కర్ దొరకక ఇబ్బందులు పడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన మద్యం పాలసీని ప్రారంభించి లాటరీ ద్వారా దుకాణాలను నిర్ణయించారు. బుధవారం నూతన మద్యం షాపు సైదాపురం మండల పరిధిలో సైదాపురం బస్టాండులో నూతన మద్యం షాపు ప్రారంభం కావడంతో మద్యంప్రియులో ఉత్సాహంతో మద్యం దుకాణాలు ఎదుట కొలహాలంగా మారింది.